నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



‘ఎన్నికలు అనంగనే వచ్చే టూరిస్టులు కావాల్నా.. ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే పెద్ది సుదర్శన్‌రెడ్డి కావాల్నా ఆలోచించాలె’ అని నర్సంపేట ప్రజలకు బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. పట్టణ శివారు సర్వాపురంలో సోమవారం ఏర్పాటు చేసిన నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే పెద్దిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే పాకాల, రంగాయ చెరువుల కాలువలను బాగుచేసుకుందామని, నర్సంపేట చుట్టూ రింగ్ రోడ్డు వేసుకుందామని చెప్పారు. పెద్దిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు.

- వరంగల్, నవంబర్ 13 (నమస్తేతెలంగాణ)



గులాబీ జెండాతో యువకుడి కేరింత

## టూరిస్టులు కావాల్నా

# ప్రజల్లో ఉండే పెద్ది కావాల్నా?

**అభివృద్ధి కొనసాగాలంటే సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలె**

- పాకాల ఆయకట్టుకు ధోకా లేకుండ చేసిండు
- పాకాల, రంగాయ చెరువు కాలువలు బాగు చేసుకుందాం
- నర్సంపేట చుట్టూ రింగ్ రోడ్డు వేసుకుందాం.. నేనే వచ్చి పనులు చేసి పెడుత
- పెద్ది అడిగితే జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కాలేజీని నర్సంపేటకు ఇచ్చిన
- వైఎస్ షర్మిల డబ్బు కట్టలు గెలువొద్దు... 24 గంటల కరెంటు గెలువాలి
- నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

11



నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన అభివాదం చేస్తున్న అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి

# నర్సంపేట.. గులాబీ తోట..

- మధ్య పేజీలో

**సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్దికి నీరా‘జనం’**

- నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు పోటెత్తిన ప్రజలు, అభిమానులు, గులాబీ శ్రేణులు
- ఆకట్టుకున్న ‘మిట్టపల్లి’ ఆటాపాట
- సభ సూపర్ సక్సెస్‌తో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్

బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు నర్సంపేట నీరా‘జనం’ పట్టింది. ఎమ్మెల్యే, నర్సంపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ శివారులోని సర్వాపురంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు, అభిమానులు, బీఆర్‌ఎస్ శ్రేణులు దండులా తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం సభికులను ఆలోచింపజేయగా, వేదికపై మిట్టపల్లి సురేందర్, ఇతర కళాకారుల ఆటపాటలు ఉర్రూతలూగించాయి. సభ విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ నాయకులు, శ్రేణుల్లో నూతనోత్తేజం నిండింది.

- నర్సంపేట/నర్సంపేట రూరల్, నవంబర్13



నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

## నేడు తొర్రూరుకు సీఎం కేసీఆర్



తొర్రూరులో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావుతో కలిసి సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- ప్రజా ఆశీర్వాదసభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి
- మంత్రి ఎర్రబెల్లి తరఫున ప్రచారం
- లక్ష మంది సభకు వచ్చేలా ఏర్పాట్లు
- సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

12

## రెడ్యా లోకల్

**ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా..**

**ఆపదలో ప్రజలకు అండగా ఉంటున్న..**



నర్సింహులపేట: గోపతండాలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

- కేసీఆర్ పథకాలతో లబ్ధిపొందని ఇల్లు లేదు
- నాన్ లోకల్ అభ్యర్థులకు ఇక్కడ స్థానం లేదు
- గ్యారెంటీ లేనోళ్లు వస్తున్నరు జాగ్రత్త..
- బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

12

## కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

- పేదలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చ జరపాలి..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

12



మహబూబాబాద్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్